SBI Life
INSURANCE
With Us, You're Sure

# ఎస్‌బిఐ లైఫ్‌తో జీవిత బీమా

## ప్రయాణం కోసం ప్రాథమిక మార్గదర్శనలు

**జీవిత బీమా విషయంలో పాలసీదారులకు మార్గదర్శనలు**

- పాలసీ దస్తావేజు
- పాలసీ సేవలు
- పునరుద్ధరణ పాలసీ
- పాలసీ లాభాలు

**సంప్రదించండి ఎస్‌బిఐ లైఫ్‌ని**



పాలసీదారులకు

# బీమా మార్గదర్శిని

వృత్తాంతం: GBKPH.ver.02-09-19 BKL TEL

అంశాలు


పరిచయం ........................................................................1

బీమా పాలసీ జీవిత చక్రం ...........................................................1

పాలసీ దస్తావేజును అర్థం చేసుకోవడం.......................................4

1. సమాచార పేజీ
2. మొదటి ప్రీమియం రసీదు
3. కీలకమైన ప్రత్యేకతల దస్తావేజు
4. పాలసీ ప్రణాళిక
5. పాలసీ కరపత్రం
6. విషయ సూచిక
7. జతపత్రాలు
8. ఓంబడ్స్‌మాన్ సెంటర్ వివరాలు
9. కీలకమైన వ్యక్తిగత సమాచారం
10. ప్రతిపాదన ఫారం స్కాన్ చేయబడిన ప్రతి

బీమా తీసినవారితో అనుసంధానం..........................................7

1. దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీ
2. కాల్ సెంటర్
3. ఈ-మేల్
4. ఎస్‌ఎమ్‌ఎస్
5. మాకు రాయండి
6. వెబ్‌సైట్
7. కస్టమర్ సెల్ఫ్ సర్వీస్ పోర్టల్
8. మొబైల్ అప్లికేషన్

మీ పాలసీని పునరుద్ధరించుకోవడం.......................................12

1. వెబ్‌సైట్ ద్వారా
2. ఈఎఫ్‌టి

3. నేరుగా చెల్లించడం
4. నెట్ బ్యాంకింగ్
5. ఎస్ఐ-క్రెడిట్ కార్డ్
6. నగదు రూపంలో చెల్లించుకోవడం
7. చెల్లింపు అప్లికేషన్స్ ద్వారా
8. ఈ- వాలెట్స్
9. మొబైల్ బ్యాంకింగ్

పాలసీకి సంబంధించిన సర్వీసులు......................................14
ఏ. ఆర్థిక సర్వీసులు
1. ఉచితంగాచూసుకొని రద్దుచేసుకోవడం
2. ఫండ్స్‌ని పాక్షికంగా విడిపించుకోవడం
3. అప్పగింత
4. పాలసీతో లోన్
బి. విత్తీయ రహితమైన సేవలు
1. పాలసీని ఇతరులకు అప్పగించడం
2. డ్యూప్లికేట్ పాలసీ బాండ్ అభ్యర్థన
3. సంప్రదింపు వివరాల అప్‌డేట్
4. నామిని వివరాల అప్‌డేట్
5. ఫండ్ మార్పిడి మరియు ఫండ్స్ పునఃనిర్దేశించడం
6. పునరుద్ధరణ
7. పేరులో మార్పు
8. సంతకంలో మార్పు
9. కనిపించని / కనిపించే పాలసీ

క్లెయిం సెటిలమెంట్ ........................................................25
1. మృత్యువ క్లెయిం
2. రైడర్ క్లెయిం
3. మేచ్యురిటి లాభాలు
4. జీవించివున్నవారి లాభాలు
5. ఎన్నుటి చెల్లింపులు

పదకోశం...................................................................27
నిరాకరణ..................................................................29

## పరిచయం

జీవిత బీమా అనేది ఏదైనా వ్యక్తికి వ్యక్తిగత జీవితంలో రిస్కును ఎదుర్కొనేందుకు భద్రత కలిగించే పరికరం. ఎంచుకున్న జీవిత బీమా ఉత్పత్తి పైన ఆధారపడి ఈ రిస్కు మృత్యువు, వ్యాధి లేదా దుర్ఘటన కావచ్చు. తీసుకున్న బీమా పాలసీ నియమాలు మరియు నిబంధనల ప్రకారం ఏదైనా అనూహ్యమైన సంఘటన తలెత్తుతే బీమా అనేది పాలసీదారుకు ఆర్థికంగా తోడ్పడుతుంది.

## బీమా పాలసీ జీవిత చక్రం

కావలసిన దస్తావేజులతో పాటు ఏదైనా వ్యక్తి ప్రతిపాదన ఫారం పూర్తిగా నింపి మరియు సంతకం చేసి (భౌతికంగా/డిజిటల మాధ్యమంలో) నమోదు చేసుకోవడంతో పాలసీ జీవిత చక్రం మొదలవుతుంది.

మనం డిజిటల్ ప్రక్రియకు మారగానే, వ్యక్తి/ప్రతిపాదించువారి నుంచి బీమా ప్రతిపాదనను డిజిటల్లీ కొనసాగించేందుకు, లైఫ్ మిత్ర లేదా ధృవీకరణ బీమా సదుపాయం అందించువారికి (సిఐఎఫ్), టాబ్లెట్స్‌ని అందించడం జరుగుతుంది.

డిజిటల్‌ని పొందబరచడంలో మొదటి మెట్టు, అవసరం విశ్లేషణను పూర్తి చేయడం. దీనిలో ఉంటుంది వ్యక్తికి సంబంధించిన వ్యక్తిగత వివరాలు, ఆర్థిక వివరాలు మరియు ఆర్థిక లక్ష్యాలు ఉ.కి., పదవీవిరమణ ప్రణాళిక లేదా ఇల్లు కొనడంలాంటివి నింపడం. అందించిన వివరాల ఆధారంగా కొనుగోలు కోసం అత్యంత అనుకూలమైన బీమా ఉత్పత్తిని సిఫారసు చెయ్యడం జరుగుతుంది. ఉత్పత్తి ఎంచుకున్న తర్వాత, దానికి సంబంధించిన లాభం ఉదాహరణ ప్రత్యేక అంశానికి చెల్లించే లాభాలను ప్రదర్శిస్తుంది మరియు దానిని అంచనా రాబడులు 4% మరియు 8%గా సూచించడం జరుగుతుంది. వ్యక్తిగత అవసరాల పైన ఆధారపడి ఈ దశలో ఎవరైనా సరే ఉత్పత్తి కొనుగోలు చేసుకోవచ్చు లేదా వేరే ఉత్పత్తిని ఎంచుకోవచ్చు.

ఎవరైనా సిఫారసు ఉత్పత్తిని తీసుకోవాలనుకుంటే, కుటుంబంతో పాటు జనాలు మరియు ఆర్థిక వివరాలను తీసుకొని ప్రక్రియను ముందుకు కొనసాగించడం జరుగుతుంది మరియు బీమా తీయువారికి రిస్కు విశ్లేషణ కోసం వైద్య రికార్డులు అవసరం ఉంటాయి. ప్రీమియం చెల్లింపులు కొనసాగించవచ్చు ఆన్‌లైన్ చెల్లింపుల గేట్‌వేతో; ప్రతిపాదిక మొబైల్ నంబర్‌కి పంపించిన bit.ly లింకుతో లేదా ఈఎఫ్‌టి చెల్లింపుల విధానంతో. ప్రతిపాదించువారి ఈ సంతకం. దరఖాస్తుతో పాటు వయసు మరియు గుర్తింపు ఋజువు మరియు చిరునామా ఋజువుతో పాటు అన్ని సహకార




దస్తావేజులను అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. వీటన్నింటి తర్వాత దరఖాస్తు నమోదుఅవుతుంది. సలహాదారు/సహకరించేవారు తోడ్పడేందుకు అందుబాటులో ఉంటారు మరియు ప్రతిపాదన నింపే మరియు నమోదు చేసే అన్ని దశలలో మార్గదర్శనలు అందిస్తుంటారు.

ఎస్‌బిఐ లైఫ్‌లోకి ఫారం/భొగట్టా ఒకసారి అందగానే, జారీచేసే ముందు ధృవీకరణ ఫోన్ (పిఐడబ్ల్యూసి) మరియు ప్రతిపాదన రిస్కు విశ్లేషణ (అండర్‌రైటింగ్) ప్రారంభించడం జరుగుతుంది. పిఐడబ్ల్యూసి కొనసాగుతున్నప్పుడు, ప్రతిపాదన ఫారంలో పేర్కొన్న వివరాలను ధృవీకరించేందుకు వినియోగదారులకు ఫోన్ చెయ్యడం జరుగుతుంది. ప్రతిపాదన ఫారంలో అందించిన వివరాలు అన్ని వినియోగదారులు తెలుసుకున్నారా అని పరిశీలించడమే ఈ ఫోన్ ఉద్దేశం. అదే సమయంలో వయసు మరియు వినియోగదారులు తీసుకున్న బీమా మొత్తం ఆధారంగా రిస్కు విశ్లేషణ (అండర్‌రైటింగ్) మొదలవుతుంది మరియు వైద్య విశ్లేషణ అవసరం (ఏదైనా ఉంటే) గుర్తించడం జరుగుతుంది మరియు కొనసాగించుకోవలసిన వైద్య పరీక్షల గురించి వినియోగదారులకు ఫోన్ వస్తుంది. స్థావరం మరియు వినియోగదారుల సౌకర్యం ప్రకారం ఆస్పత్రి/చికిత్స నిర్ధారణ కేంద్రాలకు తెలియజేయడం జరుగుతుంది మరియు అపాయింట్‌మెంట్ ఖరారుచేయబడుతుంది.

వైద్య పరీక్షలు (ఏవైనా ఉంటే) విజయవంతంగా పూర్తి అయిపోయి మరియు బీమా

తీయువారికి రిపోర్ట్ అందగానే, ప్రతిపాదన ఫారం కంపెనీ యొక్క తుది రిస్కు విశ్లేషణకు వెళ్తుంది. వినియోగదారులకు పాలసీ జారీ చేయవచ్చునా అనే విషయాన్ని అండర్‌రైటర్ నిర్ణయిస్తారు, ఒకవేళ అవును అయితే అది మాములు ప్రీమియం లేదా రిస్కు విశ్లేషణ పైన ఆధారపడి అదనపు ప్రీమియంతో ఉంటుంది. పాలసీ జారీ చేసిన తర్వాత (మాములు లేదా అదనపు ప్రీమియంతో), పాలసీ దస్తావేజును వినియోగదారులకు పంపడం జరుగుతుంది.

పాలసీ దస్తావేజు అనేది కీలకమైన దస్తావేజు, దీనిలో పాలసీని కొనసాగించే నియమాలు మరియు నిబంధనలతో అన్ని పాలసీ వివరాలు ఉంటాయి. ఇంకా చెప్పాలంటే పాలసీ దస్తావేజును తర్వాతి భాగంలో వివరించడం జరిగింది.

పాలసీ వ్యవధి కొనసాగుతుండగా, పాలసీదారు పాలసీలో భద్రతగల ఏదైనా రిస్కుకు గురైతే, కంపెనీకి ముట్టిన క్లెయిం దస్తావేజుల ఆధారంగా చెల్లింపులు అందించడం జరుగుతుంది.
పాలసీ ముగింపు పరిస్థితులను పాలసీ దస్తావేజులో పొందబరచడం జరిగింది:

1. పాలసీ వ్యవధి ముగిసిపోయి పాలసీ మేచ్యుర్ అయితే
2. దుర్ఘటన మూలంగా మృత్యువు/ఆత్మహత్య (ప్రతిపాదన ఫారం అందించే సమయంలో పాలసీ నియమాలు మరియు నిబంధనలు మరియు వినియోగదారులు ఎంచుకున్న ఎంపిక ప్రకారం)
3. పాలసీ అప్పగించడంతో (పాలసీ నియమాలు మరియు నిబంధనల ప్రకారం)
4. పాలసీదారు ఉచిత పరిశీలన రద్దు తీసుకుంటే
5. తప్పుడు వాంగ్మూలం లేదా వాస్తవ అంశాలను వెల్లడించకపోవడంతో పాలసీ ముగిసిపోతుంది

పైన పేర్కొన్న నిబంధనలను నెరవేర్చడంతో పాలసీ జీవిత చక్రం ముగిసిపోతుంది.

ఆన్‌బోర్డ్ మరియు బీమా పర్యాయం ముగించుకోవడం మధ్యలో, పాలసీదారుకు పలు అంశాల పైన సహకారం అవసరం ఉంటుంది మరియు దీనిని ఈ దస్తావేజు పాలసీ సంబంధిత సర్వీసుల భాగంలో పొందబరచడం జరిగింది.

## పాలసీ దస్తావేజును అర్థం చేసుకోవడం

పాలసీ దస్తావేజు అనేది కీలకమైన దస్తావేజు, దీని పలు సర్వీసింగ్ వ్యవహారాలకు సూచించడం జరుగుతుంది. పాలసీ బాండ్ భద్రంగా ఉంచుకోండి. మీ పాలసీ నంబర్‌లో పదకొండు అంకెలు విశిష్టమైన గుర్తింపు నంబర్ మరియు ఇది పాలసీ జీవితకాలం అంతా మారకుండా ఉంటుంది. సులభమైన రిఫెరెన్స్ కోసం అన్ని మీ ఉత్తరప్రత్యుత్తరాలలో పాలసీ నంబర్‌ని పేర్కోవడం మరచిపోకండి.

పాలసీ దస్తావేజులో దిగువ భాగాలు ఉంటాయి:

### 1. ఆహ్వాన పత్రం

ఈ పుటలో పాలసీదారు సంప్రదింపుల వివరాలు, పాలసీ నంబర్, ఉత్పత్తి పేరు, ప్రీమియం గడువు ముగింపు తేది (క్రమబద్ధమైన ప్రీమియం చెల్లింపులు ఎంచుకుంటే), వినియోగదారుల స్వీయ సేవ వివరాలు మరియు ఉచిత పరిశీల రద్దు ఎంపిక సమాచారం ఉంటుంది.

### 2. మొదటి ప్రీమియం రసీదు

అందిన ప్రీమియం వివరాలతో పాటు, రసీదులో ఫండ్ విలువ, ఫండ్‌వారిగా కేటాయింపు (ఫండ్స్ పైన ఆధారపడి ప్రతిపాదన ఫారంలో ఎంపిక చేయబడినది, ఏదైనా ఉంటే) మరియు పన్నుకు సంబంధించిన వివరాలు.

### 3. కీలకమైన ప్రత్యేకతల దస్తావేజు

ఈ దస్తావేజులో పాలసీదారు కొనుగోలుచేసిన కీలకమైన ఉత్పత్తి సమాచారం ఉంటుంది.

### 4. పాలసీ ప్రణాళిక

పాలసీ ప్రణాళిక అనేది దస్తావేజు యొక్క అత్యంత కీలకమైన భాగం, దీనిలో ఉంటాయి పాలసీ నంబర్, వినియోగదారుల ఐడి, పాలసీదారు వ్యక్తిగత సమాచారం, నామినేషన్ వివరాలు, పాలసీకి సంబంధించిన ముఖ్యమైన తేదీలు, ప్రాథమిక పాలసీ సమాచారం మరియు పాలసీ వివరాలు మరియు రైడర్స్/ఫండ్స్ ఎంపిక (ఉత్పత్తి ప్రత్యేకత ప్రకారం ఏవైనా ఉంటె) లాంటివి.

### 5. పాలసీ కరపత్రం

పాలసీ కరపత్రంలో సంబంధిత ఇతర నియమాలు మరియు నిబంధనలతో పాటు కీలకమైన ప్రత్యేకతల దస్తావేజులో పేర్కొన్న సమాచారాన్ని పూర్తిగా ఇవ్వడం జరిగింది. సులభంగా అర్థం చేసుకునేందుకు దస్తావేజులో వాడిన పలు పదాలకు నిర్వచనాలు ఇవ్వడం జరిగింది. దస్తావేజులో ఉంటాయి పాలసీలో అందుబాటులోగల లాభాలు, ప్రీమియం చెల్లింపు నిబంధనలు, నియమాలు మరియు నిబంధనల ప్రకారం ప్రీమియం చెల్లించకుంటే పాలసీని పునరుద్ధరించుకునే ఎంపిక, అందుబాటులోగల ఫండ్స్ మరియు ఎంపికలు (తీసుకున్న పాలసీ పైన ఆధారపడి), పాలసీ కింద పలు చార్జీలు, మరియు క్లెయిం ప్రక్రియ, మరియు అప్పగింత గురించి ఇతర నియమాలు మరియు నిబంధనలు, ముగింపు, ఉచితంగా పరిశీలన రద్దు నిబంధన, ఆత్మహత్య నిరాకరణలు, మరియు పాలసీ ఋణాలు మొదలగునవి.

### 6. విషయ సూచిక

విషయ సూచిక అనేది పాలసీ కరపత్రం పలు భాగాలకు మార్గదర్శిని. విషయ సూచికను చూసుకొని, పాలసీదారు, పాలసీ కరపత్రంలోగల పలు భాగాలను సులభంగా చూసుకోవచ్చు.

### 7. జతపత్రాలు

జతపత్రంలో పాలసీ దస్తావేజుకు సంబంధించిన బీమా చట్టం యొక్క పలు భాగాలు ఉంటాయి.

### 8. ఓంబడ్స్‌మాన్ సెంటర్ వివరాలు

ఇన్సూరెన్స్ ఓంబడ్స్‌మాన్ అనే సంస్థను బీమా తీసుకున్న వినియోగదారుల ఫిర్యాదులను త్వరగా నివారించి మరియు ఫిర్యాదులు విషయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగ్గించుకునేందుకు రూపొందించడం జరిగింది.

### 9. కీలకమైన వ్యక్తిగత సమాచారం

ఈ భాగంలో పాన్ వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాల మొదలగు కీలమైన వ్యక్తిగత వివరాలు ఉంటాయి. పాలసీ దస్తావేజు అందగానే పాలసీదారు పరిశీలించుకోవలసి ఉంటుంది మరియు ఏమైనా తప్పులు ఉంటే, వాటిని సరిచేసుకునేందుకు వెంటనే బీమా కంపెనీ దృష్టికి తీసుకురావలసి ఉంటుంది.

## 10. ప్రతిపాదన ఫారం మరియు దస్తావేజుల స్కాన్ చేయబడిన ప్రతి

పారదర్శికత కోసం, పాలసీదారులకు భవిష్యత్తులో సూచికగా ఉండేందుకు, వైద్యకీయ రిపోర్ట్‌తో పాటు (పాలసీదారు వైద్య పరీక్షలు చేయించుకుంటే) అందించిన ప్రతిపాదన ఫారం మరియు దస్తావేజుల ప్రతిని అందించడం జరుగుతుంది.

## బీమా తీసినవారితో అనుసంధానం

పాలసీదారు బీమా తీసినవారితో పలు విధాలుగా అనుసంధానం కావచ్చు.

### 1. దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీని సందర్శించండి:

పాలసీదారు అందించిన సంప్రదింపు వివరాల ఆధారంగా గుర్తించబడిన దగ్గరలోని సర్వీసు బ్రాంచీని ఆహ్వాన పత్రం పాలసీ దస్తావేజులో సూచించడం జరుగుతుంది. కంపెనీ వెబ్‌సైట్ (www.sbilife.co.in)లోగల బ్రాంచ్ లొకేటర్ ద్వారా ఇతర బ్రాంచీలను కూడా తెలుసుకోవచ్చు. బ్రాంచీని తెలుసుకునేందుకు అలాంటిదే మొబైల్ అప్లికేషన్ ''ఈజీ ఎక్సెస్'' కూడా అందుబాటులో ఉంది. దీనిని ప్లే స్టోర్/ఆప్‌స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

### 2. కాల్ సెంటర్‌కి ఫోన్ చేయండి

పాలసీదారు వారానికి 7 రోజులు ఉ. 9.00 గం.ల నుంచి రా. 9.00 గం.ల వరకు ఎప్పుడైనా సరే టోల్ ఫ్రీ నంబర్ 1800-267-9090కి ఫోన్ చెయ్యవచ్చు.

### 3. మాకు ఈ-మేల్ చెయ్యండి

పాలసీదారు సాధారణ ఈమేల్ ఐడి info@sbilife.co.inకి వారి విచారణలు మరియు ఫిర్యాదులు ఈమేల్ చెయ్యవచ్చు.

### 4. ఎస్ఎమ్ఎస్ పంపండి

పాలసీదారు 56161కి “Solve” అని ఎస్ఎమ్ఎస్ చెయ్యవచ్చు (మీ మొబైల్ ప్లాన్ ప్రకారం చార్జీ చేయడం జరుగుతుంది), ఇక వారు 24 గంటలలోపున తిరిగి ఫోన్ పొందుతారు. ప్రత్యామ్నాయంగా, దిగువవాటి కోసం మీ రిజిస్టర్డ్ మొబైల్ నుంచి 56161 లేదా 9250001848కి ఎస్ఎమ్ఎస్ చెయ్యండి (మీ మొబైల్ ప్లాన్ ప్రకారం చార్జీ చేయడం జరుగుతుంది).

**ఏ. పునరుద్ధరణ వివరాలు:** తర్వాతి పునరుద్ధరణ గడువు ముగింపు తేది మరియు పునరుద్ధరణ మొత్తం గురించి తెలుసుకునేందుకు, ఎస్ఎమ్ఎస్, RENDET (స్పేస్) (పాలసీ నంబర్)

**బి. ఫండ్ విలువ:** మీ పాలసీ ప్రస్తుత విలువను తెలుసుకునేందుకు ఎస్ఎమ్ఎస్, FV (స్పేస్) (పాలసీ నంబర్)

**సి. పాలసీ స్థితి:** పాలసీ స్థితి తెలుసుకునేందుకు, ఎస్ఎమ్ఎస్, POLSTATUS (స్పేస్) (పాలసీ నంబర్)

**డి. ఫండ్ మార్పే లావాదేవీల వివరాలు:** ఇటీవల ఫండ్ మార్పే వివరాల అభ్యర్థన కోసం, ఎస్ఎమ్ఎస్, SWTR (స్పేస్) (పాలసీ నంబర్)

**ఈ. పాలసీ పంపిన వివరాలు:** మీరు ఇటీవల కొత్త పాలసీని కొనుగోలు చేసిన వారైతే (గడిచిన ఆరు నెలలలోపున), పంపిన వివరాలు పొందేందుకు, ఎస్ఎమ్ఎస్, NEWPOL (స్పేస్) (పాలసీ నంబర్)

**ఎఫ్. ఈమేల్ రిజిస్ట్రేషన్:** మీ ఈమేల్ ఐడిని అప్‌డేట్ చేసుకునేందుకు పంపించండి, ఎస్ఎమ్ఎస్, MYEMAIL (స్పేస్) (పాలసీ నంబర్) (స్పేస్) (కొత్త ఈమ్ల్ ఐడి)

**జి. పాన్ వివరాలు అప్‌డేట్ చేసుకోండి:** మీ పాలసీలో పాన్‌ని అప్‌డేట్ చేసుకునేందుకు, ఎస్ఎమ్ఎస్, PAN (స్పేస్) (పాలసీ నంబర్) (స్పేస్) (పాన్ నంబర్)

### 5. మాకు రాయండి

ప్రత్యామ్యాయంగా, పాలసీదారు దిగువ పేర్కొన్న చిరునామాకు ఫిర్యాదులు మరియు డిస్పాచ్‌కి రాయవచ్చు.

**చిరునామా:**

ధ గ్రెవెన్స్ రిడ్రెషల్ ఆఫీసర్,
ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్,
8వ లెవెల్, సీవుడ్స్ గ్రాండ్ సెంట్రల్, టవర్ 2, ప్లాట్ నం. ఆర్-1,
సెక్టర్-40,
సీవూడ్స్, నెరూల్ నోడ్,
నవీ ముంబాయి- 400706

### 6. మా వెబ్‌సైట్‌ని సందర్శించండి

పాలసీదారులు కార్పోరేట్ వెబ్‌సైట్ (www.sbilife. co.in)ని సందర్శించి పలు ట్యాబ్స్ కింద అందుబాటులోగల ఎంపికలను చూసుకోండి. ఎవరైనా సరే బీమా గురించి నేర్చుకోవచ్చు, బీమా అవసరాల విశ్లేషణ చేసుకోండి, పలు పరికరాలు మరియు

క్యాల్కులేటర్స్ వాడి సర్వసాధారణ సందేహాలకు సమాధానాలు పొందండి. ఎవరైనా సరే పలు బీమా ఉత్పత్తులు మరియు వాటి ప్రత్యేకతల గురించి పరిశీలించుకొని; మరియు సర్వీస్ సెక్షన్ కింద ఫారాలను డౌన్‌లోడ్ చేసుకొని, పరిమిత పాలసీ సంబంధిత సేవలను కొనసాగించుకోండి మరియు కొన్ని పాలసీకి సంబంధించిన ముఖ్యమైన పదాలకు సమాచారాన్ని పొందండి. వినియోగదారులు మరియు పాలసీదారులు కంపెనీ ప్రొఫైల్‌ని చూసుకొని, మరింత మెరుగుపరిచేందుకు అభిప్రాయాలు/సలహాలు పంపండి. ఫిర్యాదుల నివారణ కోసం గ్రివెన్స్ రిడ్రెషల్ ఆఫీసర్ (జిఆర్ఓ) వివరాలతో పాటు మా వెబ్‌సైట్ పైన వేరే సెక్షన్ ఉంది. ఆన్‌లైన్ ప్లాన్స్ సెక్షన్ మధ్యవర్తి ప్రమేయం లేకుండా ఆన్‌లైన్ బీమా ఉత్పత్తులను కొనుగోలు చేసుకునే వీలు కలిగిస్తుంది.

## 7. కస్టమర్ సెల్ఫ్ సర్వీస్ పోర్టల్

### ఫిర్యాదుల నివారణ ప్రక్రియ

పాలసీదారులు పేర్కొన్న ఏవైన ఐదు టచ్ పాయింట్స్‌తో (వీటిని పేర్కొనడం జరిగింది– బీమా తీయువారితో అనుసంధానంలో) వారి ఫిర్యాదులను రిజిస్టర్ చేసుకోవచ్చు. స్వీకరించిన ఫిర్యాదులను మా కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (సిఆర్ఎమ్) మోడ్యుల్‌లో రిజిస్టర్ చేసి, ఫిర్యాదుకు ప్రత్యేకమైన రిఫెరెన్స్ నంబర్ అంటే అభ్యర్థన (ఎస్ఆర్) కేటాయించడం జరుగుతుంది. ఫిర్యాదును పూర్తిగా పరిశీలించి మరియు 2 వారాలలోపున నివారించడం జరుగుతుంది. ఒకవేళ అందించిన నివారణతో వినియోగదారులకు సంతృప్తి కలగకుంటే, మా దగ్గర ఫిర్యాదు చేసుకున్న 30 రోజుల గడువు తర్వాత అతను/ఆమె గౌరవనీయులైన ఇన్సూరెన్స్ ఓంబడ్స్‌మాన్‌ని కలవవచ్చు (ఫిర్యాదు కంపెనీ పలు దశలలోని అంతర్గత ఫిర్యాదు నివారణలో కొనసాగుతున్నప్పటికి).

ప్రస్తుత వినియోగదారులు వెబ్‌సైట్ ల్యాండింగ్ పేజీలోగల కస్టమర్ సెల్ఫ్ సర్వీస్ పోర్టల్‌కి లాగిన్ కావచ్చు.




**కస్టమర్ సెల్ఫ్ సర్వీస్ పోర్టల్‌లో అందుబాటులోగల విస్తృత శ్రేణి సర్వీసులు.**

**ఏ.** **మై పాలసీ:** ప్రీమియం క్యాలెండర్ మరియు పాలసీ చెల్లింపు స్థితిగతులతో పాటు మీ ఎస్‌బిఐ లైఫ్ పాలసీలను అన్నింటిని ఒకేసారి చూసుకోవచ్చు.

**బి.** **పాలసీ స్టేట్‌మెంట్స్:** డౌన్‌లోడ్ చేసుకోండి ఆన్‌లైన్ ప్రీమియం చెల్లింపు స్వీకృతి, ప్రీమియం చెల్లింపు ధృవపత్రాలు, లావాదేవీలు మరియు యూనిట్ స్టేట్‌మెంట్స్ మరియు పునరుద్ధరణ ప్రీమియం రసీదు.

**సి.** **ఆన్‌లైన్ లావాదేవీలు:** మీ ప్రీమియం చెల్లించుకొని, మీ పాలసీని ఆన్‌లైన్‌లో పునరుద్ధరించుకోండి; మీ పాలసీకి సంబంధించిన ఫండ్స్‌ని మార్చుకోండి లేదా పునఃనిర్ధేశించుకోండి; మీ చిరునామా లేదా బ్యాంక్ ఖాతా వివరాలు అప్‌డేట్ చేసుకోండి.

**డి.** **క్లెయిం కార్నర్:** మీ క్లెయింకి సంబంధించిన విచారణలను మరియు అభిప్రాయాలను తెలియజేయండి.

**ఈ.** **డౌన్‌లోడ్ ఫార్మ్స్**

**ఎఫ్.** **ప్రొఫైల్‌కి సంబంధించినవి:** అప్‌డేట్ చేసుకోండి ఈమేల్–ఐడి, పాన్ నంబర్, సంప్రదింపుల నంబర్ మరియు ఇతర వ్యక్తిగత వివరాలు.

**జి.** **ఆటో చెల్లింపు సూచనలు అందించండి**

**హెచ్.** **సర్వసాధారణ సందేహాలను తెలియజేస్తూ, అభిప్రాయాలను అందించండి**

**ఐ.** **రిజిస్టర్ ఈ-స్టేట్‌మెంట్స్**

**జె.** **ఉత్పత్తి విలువ స్టేట్‌మెంట్ పొందండి**

**కె.** **మీ సలహాదారుకు సంబంధించిన వివరాలు చూడండి**

**8. వినియోగదారుల కోసం మొబైల్ అప్లికేషన్**

ఎస్‌బిఐ లైఫ్ వినియోగదారుల కోసం సులభంగా చూసుకోగల మొబైల్ అప్లికేషన్‌ని రూపొందించడం జరిగింది. ఇది వీలు కలిగిస్తుంది పునరుద్ధరణ ప్రీమియమ్స్ చెల్లింపులకు, పలు బీమా ప్లాన్స్ పరీక్షించుకునేందుకు, ప్రీమియం క్యాల్కులేటర్ వాడుకునేందుకు, ఆన్‌లైన్‌లో ఉత్పత్తులు కొనుగోలు చేసుకునేందుకు, ఉపయోగకరమైన వినియోగ లింక్స్ చెక్ చేసుకునేందుకు. **మై పాలసీకి** లాగ్ ఇన్ అయి, ఎవరైనా సరే వారి సొంత పాలసీ వివరాలను పరీక్షించుకోవచ్చు. ప్రీమియం చెల్లింపులకు, సర్వీసుకు సంబంధించిన ఫారాలను డౌన్‌లోడ్ చేసుకునేందుకు; బీమా కంపెనీలో నమోదుచేసుకున్న వ్యక్తిగత సమాచారాన్ని చూసుకునేందుకు మరియు ఈ-స్టేట్‌మెంట్స్ రూపొందించుకునేందుకు కూడా ఈ సెక్షన్ వీలు కలిగిస్తుంది. దరఖాస్తులోని సమర్పిత సెక్షన్ ద్వారా పాలసీదారు సందేహాలను మరియు ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు.

## మీ పాలసీని పునరుద్ధరించుకోవడం

గ్రేస్ వ్యవధిలో పాలసీకి సంబంధించిన చెల్లించవలసిన ప్రీమియం అందగానే పాలసీ పునరుద్ధరణ జరిగి మరియు స్టేటస్ అప్‌డేట్ అవుతుంది.

పునరుద్ధరణ ప్రీమియం చెల్లించేందుకు పాలసీదారునికి అందుబాటులోగల చెల్లింపులు ఎంపికలను దిగువ పేర్కొనడం జరుగుతుంది.

### 1. ఎస్‌బిఐ లైఫ్ వెబ్‌సైట్

పాలసీదారులు సర్వీసెస్ సెక్షన్‌లోగల ఆన్‌లైన్ ప్రీమియం చెల్లింపు ఎంపికతో వెబ్‌సైట్ నుంచి నేరుగా ప్రీమియం చెల్లించవచ్చు. ప్రత్యామ్నాయంగా, వెబ్‌సైట్ ల్యాండింగ్ పేజ్‌లో అందుబాటులోగల కస్టమర్ సెల్ఫ్ సర్వీస్ పోర్టల్‌కి లాగిన్ అయి కూడా చెల్లింపులు చేసుకోవచ్చు.

### 2. ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఈఎఫ్‌టి)

ఈ ఎంపిక ద్వారా, నగదు ( రూ. 49,999 వరకు) లేదా చెక్ ద్వారా లేదా నేరుగా డెబిట్‌తో ప్రీమియం చెల్లించడంతో, ప్రీమియం స్వీకరించే ఎస్‌బిజి నుంచి ఈఎఫ్‌టి ద్వార ప్రీమియం చెల్లించడం జరుగుతుంది.

### 3. నేరుగా చెల్లించడం

పాలసీదారులు దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీని సందర్శించి, చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చు.

### 4. నెట్ బ్యాంకింగ్

పాలసీదారు ఎస్‌బిఐని బిల్లర్‌గా చేర్చుకొని నెట్ బ్యాంకింగ్ సదుపాయం ద్వారా ప్రీమియం చెల్లించుకోవచ్చు. కావలసిన వివరాలు అందించి చెల్లింపులుచెయ్యండి.

### 5. ఎస్ఐ-క్రెడిట్ కార్డ్

ఏదైనా ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీలలో నింపిన మ్యాండేట్ ఫారం అందించి క్రెడిట్ కార్డ్‌తో ఆటో చెల్లింపులు చేసుకోవడం సాధ్యం అవుతుంది.

### 6. నగదు రూపంలో చెల్లించుకోవడం

ప్రీమియం మొత్తం రూ.49,999/- వరకు కరూర్ వైశ్య బ్యాంక్ (కెవిబి), ఏపి ఆన్‌లైన్, ఎమ్‌పి ఆన్‌లైన్ మరియు కామన్ సర్వీస్ సెంటర్స్‌లో స్వీకరించడం జరుగుతుంది. కెవిబి బ్రాంచీలలో నేరుగా డెబిట్ దొరుకుతుంది.

### 7. చెల్లింపు అప్లికేషన్స్ ద్వారా

బీమా సెక్షన్ కింద పేటిమ్, గూగల్ పే, ఫోన్ పే, ఎస్‌బిఐ యోనో లాంటి అప్లికేషన్స్ ద్వారా బీమా కోసం చెల్లింపులు చేసుకునే ఏర్పాట్లు అందుబాటులో ఉన్నాయి.

### 8. ఇతర ఈ- వాలెట్స్

ప్రీమియం చెల్లింపులు కొనసాగించుకునేందుకు పేర్కొన్న ఈ-వాలెట్స్‌ని కూడా వాడుకోవచ్చు: వొడాఫోన్ ఎమ్‌పెసా, ఏయిర్‌టెల్ మనీ, రిలయన్స్ జియోమనీ, యస్ బ్యాంక్ మరియు యూనైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వాలెట్స్.

### ౨. ఎస్‌బిఐ మొబైల్ బ్యాంకింగ్

అదే ఆర్థిక సంవత్సరంలో ప్రీమియం గడువు ముగింపు ఉంటే, పాలసీదారు డిడి/చెక్ ద్వారా ప్రీమియం గడువు ముగింపుకు 90 రోజుల ముందు కూడా ప్రీమియం చెల్లించుకునేందుకు ఎంచుకోవచ్చు.

ఆన్‌లైన్ ప్రీమియం చెల్లింపులు 30 రోజుల ముందు మాత్రమే చెల్లించుకోవచ్చు (సాంప్రదాయంగా నెలసరి విధానం పాలసీలకు 15 రోజుల ముందు)

దయచేసి గమనించండి:

1. ముందుగా ప్రీమియం చెల్లిస్తే ఎలాంటి వడ్డీ చెల్లించబడదు
2. గడువు ముగింపు తేది నాడు ప్రీమియం సవరించిన తర్వాత మాత్రమే ప్రీమియం రసీదు మరియు ప్రీమియం చెల్లింపు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది

**ప్రీమియం చెల్లింపు సర్టిఫికెట్ పొందండి:**
**022-27599904కి మిస్డ్ కాల్ ఇవ్వండి**

## పాలసీకి సంబంధించిన సర్వీసులు

పాలసీ జీవితం కొనసాగుతుండగా, ఎన్నో సందర్భాలలో పాలసీదారుకు బీమా తీసినవారి సర్వీసుల అవసరం ఉంటుంది. అవి ఆర్థిక పరమైనవి కావచ్చు లేదా కాకపోవచ్చు, అవి ఎంపికచేసుకున్న బీమా ఉత్పత్తుల పైన ఆధారపడి మారుతుంటాయి.

### ఏ. ఆర్థిక సర్వీసులు

### ఏ. ఉచితంగాచూసుకొని రద్దుచేసుకోవడం (ఎఫ్ఎల్‌సి)

ఐఆర్‌డిఏఐ రెగ్యులేషన్, 2017 నిబంధన 10 ప్రకారం (పాలసీదారుల శ్రేయస్సు భద్రత), పాలసీ దస్తావేజు పొందిన తేది నుంచి దూరం మార్కెటింగ్ మరియు ఎలక్ట్రానిక్ పాలసీలు కాకుండా ఇతర పాలసీలకు 15 రోజులలో; మరియు దూరం మార్కెటింగ్ ఎలక్ట్రానిక్ పాలసీలకు 30 రోజుల లోపున పాలసీదారులు పాలసీ నియమాలు మరియు నిబంధనలు పరిశీలించుకోవచ్చు. ఒకవేళ పాలసీదారు పాలసీ నియమాలు మరియు నిబంధనలకు అంగీకరించక, మరియు పాలసీని రద్దు చేసుకోవాలనుకుంటే, రాతపూరితంగా అంభ్యంతరానికి కారణం తెలియజేస్తు అతను/ఆమె పాలసీని తిరిగి ఇవ్వవచ్చు.

ఉచిత పరిశీలన వ్యవధిని లెక్కించేందుకు మధ్యాంతర సెలవులు మరియు పనిచేయని రోజులను చేర్చడం జరగదు.

మీ యులిప్ పాలసీల ప్రస్తుత ఫండ్ విలువను తెలుసుకునేందుకు
మీ రిజిస్టర్డ్ మొబైల్ నుంచి మిస్డ్ కాల్ ఇవ్వండి 022-27599901కి

లేదా పంపించండి

FV <<స్పేస్>> (పాలసీ నంబర్) 56161కి లేదా 9250001848కి.

ఉచిత పరిశీలన వ్యవధిలో పాలసీదారు పాలసీని తిరిగి ఇస్తే, వైద్యపరీక్షల ఖర్చులు, స్టాంప్ డ్యూటీ చార్జీలు, వర్తించే పన్నులు మరియు/లేదా ఏవైనా ఇతర చట్టబద్ధమైన సుంకాలు/డ్యూటీ/సర్‌చార్జీలు కోసుకున్న తర్వాత, ప్రీమియం తిరిగి పొందే అర్హత వారికి ఉంటుంది. భద్రత వ్యవధిలో నిష్పత్తి ప్రకారం రిస్కు ప్రీమియంతో పాటు వర్తించే పన్నులు మరియు/లేదా ఏవైనా ఇతర చట్టబద్ధమైన సుంకాలు/డ్యూటీ/సర్‌చార్జీలు కూడా కోసుకోవడం జరుగుతుంది.

యులిప్ పాలసీలకు, ఆ తేది నాటి పాలసీ ఫండ్ విలువను తిరిగిచెల్లించడం

జరుగుతుంది, దిగువ పేర్కొన్నవాటితో

ప్రీమియం కేటాయింపు ఛార్జీలు

ప్రీమియం నిర్వహణ ఛార్జీలు, ఏవైనా ఉంటే

మృత్యువుధర ఛార్జీలు,

దుర్ఘటన మృత్యువు లాభం చార్జీలు, ఏవైనా ఉంటే

మరియు సంబంధిత వర్తించే పన్నులు

ఇంకా, వైద్యకీయ ఖర్చులు (ఏవైనా ఉంటే), స్టాంప్ డ్యూటీ చార్జీలు మరియు నిష్పత్తి రిస్కు ప్రీమియం, వీటితో పాటు సంబంధిత వర్తించే పన్నులు కూడా కోసుకోవడం జరుగుతుంది.

ఏవైనా తగాదాలు తలెత్తుతే, వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేసిన లేదా భారతీయ తపాల ధృవీకరణ లేదా బ్లూ డార్ట్ తేదిని పాలసీదారు ద్వారా స్వీకరించిన తేదిగా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది.

కొన్ని మినహాయింపు సందర్భాలలో, పూర్తిగా అర్హతగల అధికారి విచక్షణ మేరకు మాత్రమే పాలసీదారు అందించిన ఆలస్యం డెలివరీ తేది ఋజువును స్వీకరించడం జరుగుతుంది.

రద్దు కోసం పాలసీదారు ఒరిజినల్ పాలసీ దస్తావేజును మరియు ఒరిజినల్ మొదటి ప్రీమియం రసీదును (పాలసీ దస్తావేజులో ఉన్నది) అందించవలసి ఉంటుంది.

వాయిదా పెన్షన్ పాలసీ లేదా ఎన్‌పిఎస్ జమాల గడువు ముగింపు వెల్లడుల నుంచి తీసుకున్న ఎన్యుటి ప్లస్ పెన్షన్ ఉత్పత్తులకు, పాలసీదారులకు ఉచిత పరిశీలను రద్దు తిరిగిచెల్లింపులు చెల్లించడం జరగదు. ఎఫ్ఎల్‌సి తిరిగిచెల్లింపులను వినియోగదారులు ఎంచుకున్న ప్రకారంగా ఇతర ఏదినా అందించేవారికి చెల్లించడం జరుగుతుంది మరియు దానికి ఏకమొత్తంలో క్లెయిం చేసుకోవడం కుదురదు.

## బి. ఫండ్స్‌ని పాక్షికంగా విడిపించుకోవడం

పాలసీ నియమాలు మరియు నిబంధనలకు లోబడి పాక్షికంగా విడిపించుకునే సదుపాయం, అర్హతగల అన్ని యులిప్‌లకు మరియు మారుతున్న బీమా పాలసీదారులకు వారి ఫండ్ విలువలోని భాగాన్ని విడిపించుకునే వీలు కలిగిస్తుంది. ఈ మొత్తం పాలసీని ముగించుకోకుండా పాలసీదారు ద్రవీకరణ అవసరాలను (ప్రణాళిక/ప్రణాళిక రహితమైన భవిష్యత్తు అవసరాలు) ద్రవీకరణ అవసరాలను తీర్చుకునేందుకు అవసరం ఏర్పడవచ్చు. ఈ ఏర్పాటును పాలసీ ప్రారంభ తేది నుంచి ఐదు సంవత్సరాల లాక్–ఇన్ వ్యవధి తర్వాత మాత్రమే పొందవచ్చు మరియు దీని కోసం పాలసీ అమలులో ఉన్న స్థితిలో ఉండాలి. గరిష్ట మొత్తం మరియు ఎన్ని సార్లు తీసుకోవచ్చుననే విషయం ఉత్పత్తి ఉత్పత్తికి భిన్నంగా ఉంటుంది. జీవిత బీమా తీయువారి ద్వారా కొన్ని విడిపించుకునే సంఖ్యలను అనుమతించడం జరుగుతుంది.

ప్రతి ఫండ్ నుంచి కావలసినన్ని యూనిట్స్‌ని ద్రవీకరణ చేసి పాక్షికంగా విడిపించుకోవడాన్ని కొనసాగించడం జరుగుతుంది. పాక్షికంగా విడిపించుకోవడంతో చెల్లించే మొత్తం, పాక్షికంగా విడిపించుకునే చార్జీలు (వర్తిస్తే) మరియు విడిపించుకున్న మొత్తం నుంచి, విడిపించుకునే సమయంలో కంపెనీ ద్వారా కోసుకునే టిడిఎస్‌కి లోబడి ఉంటుంది. ఒకసారి పాక్షికంగా విడిపించుకునేవి చెల్లించడంతో, అదే స్థాయికి దానంతటదే ఫండ్ విలువ తగ్గిపోతుంది.

మేచ్యురిటి లేదా మృత్యువు లాభాల చెల్లింపులకు సెటిల్‌మెంట్ వ్యవధి ఎంచుకున్న పాలసీలకు, సెటిల్‌మెంట్ వ్యవధిలో పాక్షిక విడిపింపులు చెయ్యడం జరగదు.

ఎంపిక చేసుకునేందుకు ధృవీకరణ కోసం పాలసీదారు ఒరిజినల్ పాలసీ దస్తావేజును అందించవలసి ఉంటుంది. ఈ దస్తావేజుతో జతచేయవలసి ఉంటుంది పూర్తిగా నింపి మరియు సంతకం చేసిన నేరుగా క్రెడిట్ మ్యాండేట్; ముందునుంచే ముద్రించబడిన పేరుగల కొట్టివేసిన చెక్ మరియు మీ వినియోగదారులను తెలుసుకోండి (కెవైసి) దస్తావేజు (వయసు, గుర్తింపు మరియు చిరునామా ఋజువు) సొంతంగా సంతకం చేసిన ప్రతులు.

## సి. పాలసీ అప్పగింత

పాలసీ వ్యవధి కొనసాగుతున్నప్పుడు పాలసీదారు ఎప్పుడైనా సరే అప్పగించుకునేందుకు ఎంచుకోవచ్చు (నియమాలు మరియు నిబంధనల ప్రకారం). అప్పగింత అనేది పాలసీ వ్యవధి ముగింపు ముందు పాలసీదారు ద్వారా స్వేచ్ఛగా పాలసీని ముగించుకోవడం. అప్పగింత తేది పాలసీ లాక్-ఇన్ వ్యవధిలో వస్తే, లాక్-ఇన్ వ్యవధి ముగిసిన తర్వాత పాలసీదారు అప్పగింత విలువను పొందుతారు. లాక్-ఇన్ వ్యవధి పూర్తయిన తర్వాత కంపెనీ ద్వారా అప్పగింత అభ్యర్థన దొరుకుతే, తక్షణమే అప్పగింత విలువను చెల్లించడం జరుగుతుంది.

యులిప్ ఉత్పత్తులకు, చెల్లించబడే అప్పగింత విలువ అప్పగింత తేది నాటి ఫండ్ విలువ నుంచి అప్పగింత ఛార్జీలు తీసివేయడంతో వచ్చేది. ఫండ్ విలువ అనేది పాలసీలోని పలు ఫండ్‌లలోగల యూనిట్స్ సంఖ్య పైన మరియు ఆ తేది నాటి ప్రభావిత ఎన్ఏవి పైన  పైన ఆధారపడి ఉంటుంది.

యులిప్-రహితమన పాలసీలకు, హామీపూరిత అప్పగింత విలువ (జిఎస్వి) మరియు ప్రత్యేక అప్పగింత విలువ (ఎస్ఎస్వి) లెక్కించి, రెండింటిలో అధికాన్ని చెల్లించడం జరుగుతుంది.

ప్రస్తుత రోజు ముగింపు ఎన్ఏవితో పనిరోజులలో మ. 3 గం.ల కంటే ముందు అందిన అభ్యర్థనను ప్రాసెస్ చెయ్యడం జరుగుతుంది.  మ. 3 గం.ల తర్వాత అందిన అభ్యర్థనను మార్కెట్ కార్యచరణ కొనసాగించే తర్వాత పని రోజు నాటి ముగింపు ఎన్ఏవి ప్రకారం ప్రాసెస్ చెయ్యడం జరుగుతుంది. ఎన్ఎవిని స్వీకరించిన అభ్యర్థన ప్రకారం పాలసీదారుకు చెల్లింపుల లెక్క కోసం ఫండ్ విలువను నిర్ధారించేందుకు వాడడం జరుగుతుంది.

సర్వసాధారణంగా, అన్ని ఆర్థిక సర్వీసులకు, పాలసీదారు ఒరిజినల్ పాలసీ దస్తావేజుల తో దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీని సందర్శించవలసి ఉంటుంది; కావలసిన ఫారాలు నింపి మరియు బ్యాంక్ ఖాతాకు సంబంధించిన సమాచారం నింపాలి:

## డి. పాలసీతో లోన్

పాలసీ నియమాలు మరియు నిబంధనలకు లోబడి కొన్ని సాంప్రదాయమైన ఉత్పత్తులకు, పాలసీదారు పాలసీతో లోన్ పొందవచ్చు. అయితే అలాంటి పాలసీ

అప్పగింత విలువను పొందబడి ఉండాలి మరియు అమలులో ఉండాలి. పొందగల లోన్స్ కనీస మరియు గరిష్ట మొత్తం పాలసీ నియమాలు మరియు నిబంధనలలో అందించడం జరిగింది.

## బి. విత్తీయ రహితమైన సేవలు

దిగువ పేర్కొన్న అత్యధిక విత్తీయ సేవలకు, పాలసీదారు దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీని సందర్శించాలి. సంబంధిత దస్తావేజులు తీసుకొని, ఫారాలు నింపి మరియు వాటిని అందించాలి.

## ఏ. పాలసీని ఇతరులకు అప్పగించడం

పాలసీని ఇతరలకు అప్పగించడంలో జీవిత బీమా పాలసి కింద పూర్తిగా లేదా షరతులతో అప్పగించువారు మరియు అప్పగింత పొందేవారి లాభాల శ్రేయస్సు, హక్కులు మరియు శీర్షిక ఉంటుంది. పాలసీని పూర్తిగా లేదా భాగాలలో అప్పగించవచ్చు. అయితే, పాలసీదారు అదే పాలసీ కింద మరింతగా చెల్లించే శేష మొత్తాన్ని వేరేవారికి అప్పగించడం లేదా ట్రాన్స్‌ఫర్ చేయడం కుదురదు.

మాములుగా రెండు రకాల అప్పగింతలు ఉంటాయి:

**ఏ.1. పూర్తి అప్పగింత:** పూర్తి అప్పగింత అనేది పాలసీ కింద అప్పగించువారు అప్పగింత పొందేవారికి అన్ని హక్కులను మరియు బాధ్యతలను అందించడం

ఉదాహరణకి:

- లోన్ లేదా అడ్వాన్స్ పొందేందుకు బ్యాంక్/ఆర్థిక సంస్థలకు అప్పగించడం.
- సమీప బంధువులకు కానుక రూపంలో పాలసీని అప్పగించడం.

**ఏ.2. షరతులతో అప్పగించడం:** షరతులతో అప్పగించడం అంటే కొన్ని నిబంధనలను నెరవేర్చుతు పాలసీ హక్కులను అప్పగించువారు అప్పగింతపొందుతున్న వారికి ట్రాన్స్‌ఫర్ చేయడం. ఇది కొద్ది సమయ వ్యవధికి మాత్రమే చేయడం జరుగుతుంది. ఒకసారి నియమాలు పూర్తికాగానే, పాలసీలోని టైటల్ ఒరిజినల్ యజమానికి అంటే అప్పగించినవారికి సొంతమవుతుంది. అయితే, నిబంధనలు అప్పగించినవారి ఇష్టం పైన ఆధారపడి ఉండవు.

షరతులతో అప్పగింత పొందినవారికి పాలసీతో లోన్ పొందే అవకాశం ఉండదు లేదా వారికి పాలసిని అప్పగించే వీలుండదు.

**పునఃఅప్పగింత:** పునఃఅప్పగింత అంటే జీవిత బీమా పాలసీ కింద లాభాల శ్రేయస్సును, హక్కులను మరియు టైటిల్‌ని ఒరిజినల్ పాలసీదారుకు పునఃఅప్పగించడం.

## బి. డ్యూప్లికేట్ పాలసీ బాండ్ అభ్యర్థన

ప్రతిపాదన స్వీకరించి మరియు పాలసీ జారీచేసిన తర్వాత కూడా కొన్ని సందర్భాలలో పాలసీదారుకు పాలసీ దస్తావేజు భౌతిక ప్రతి దొరకదు. లేదా పాలసీ బాండ్ కోల్పోవడం జరుగుతుంది లేదా రిపేర్ చేసే వీలులేకుండా చెడిపోతుంది.

అలాంటి సందర్భాలలో ముద్రణ చార్జీలు మరియు కావలసిన స్టాంప్ డ్యూటి చెల్లింపులతో మాములు చార్జీలు చెల్లించి పాలసీదారు డ్యూప్లికేట్ పాలసీ బాండ్ పొందవచ్చు.

అందించవలసిన దస్తావేజులు:

1. డ్యూప్లికేట్ పాలసీ ప్రశ్నావళి

2. ఇండెమ్నిటి బాండ్, ఈ ఇండెమ్నిటి బాండ్‌ని సంబంధిత రాష్ట్రం సరిపడ విలువతో నొటరిచేయబడాలి.

3. ఇండెమ్నిటి బాండ్ పైన సొంతంగా సంతకం చేసిన ఇటీవల ఫోటోగ్రాఫ్ ఉండాలి.

4. సొంతంగా సంతకం చేసిన వయసు, గుర్తింపు మరియు చిరునామా ఋజువు (కెవైసి దస్తావేజులు).

5. పాలసీ తయారీ ఛార్జీలకు డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చెక్ మరియు ఉత్పత్తి ప్రత్యేకతల ప్రకారం సరైన మొత్తంలో బీమా స్టాంప్ ఫీజు అవసరం. (వివరాలను ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీ అధీకృత/ఐఎ/సిఐఎఫ్ నుంచి పొందవచ్చు)

6. పైన పేర్కొన్న కావలసిన జాబితాతో పాటు పాలసీకి సంబంధించిన దిగువ పేర్కొన్న దస్తావేజులు.

ఏ) పాత ప్రీమియం రసీదు(లు) (ఆరు నెలలోపునవి)

బి) ఎస్‌బిఐ లైఫ్ ప్రీమియానికి డెబిట్ అయినది సూచించే బ్యాంక్ పాస్ బుక్

లేదా

(సి) ఎస్‌బిఐ లైఫ్ నుంచి వినియోగదారులకు కొనసాగించే ఇతర ఏదైనా సంచారం

7. రూ. 5 లక్షల బీమా రాశి దాటిన వాటిలో, పైన పేర్కొన్న తప్పనిసరి అవసరాలతో పాటు, దిగువ పేర్కొన్న విధంగా అదనపు అవసరాలు కూడా ఉంటాయి:

ఏ) అందించిన ఇండెమ్నిటీలో భాగంగా మంచి ఆర్థిక హోదాగల వ్యక్తి పూచీ. పూచీ అందించిన వ్యక్తి కెవైసి దస్తావేజు తీసుకోవాలి.

లేదా

బి) స్థానిక వార్త పత్రికలో ప్రకటన మరియు తేదితో పాటు ప్రదర్శించే ప్రచురణ పేరుతో వార్త పత్రిక కట్టింగ్‌తో 30 రోజుల వేచివుండే గడువు తర్వాత దరఖాస్తు చేసుకోవాలి.

పాలసీదారు కావలసిన దస్తావేజులతో బ్రాంచీని తప్పకుండా సందర్శించాలి.

**సి. సంప్రదింపు వివరాల అప్‌డేట్**

పాలసీ వ్యవధి కొనసాగుతుండగా ఎప్పుడైనా జీవిత బీమా పాలసీలోని ఏవైనా ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా, ఈమేల్ ఐడి మరియు సంప్రదింపు నంబర్లలో ఏవైనా మార్పులు కలుగుతే పాలసీదారు అప్‌డేట్ చేసుకోవచ్చు.

చిరునామా మార్పు కోసం, పాలసీదారుకు ఆన్‌లైన్ కస్టమర్ పోర్టల్ (మై పాలసీ)కి లాగిన్ చేసుకునే ఎంపిక ఉంటుంది. చిరునామా మార్చుకునే ఎంపికను ఎంచుకొని, చిరునామా మార్చుకొని, ఇక చిరునామా ఋజువు జతచేసుకోండి. ప్రత్యామ్నాయంగా, కావలసిన దస్తావేజులతో దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్‌ని సందర్శించి చిరునామాను అప్‌డేట్ చేసుకోవచ్చు. చిరునామా అప్‌డేట్ అయిన తర్వాత, పాత మరియు కొత్త చిరునామాలు రెండింటికి చిరునామా మార్చిన ధృవీకరణ పంపడం జరుగుతుంది.

కస్టమర్ సెల్ఫ్ సర్వీస్ పోర్టల్ (మై పాలసీ) ద్వారా లేదా దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీని సందర్శించి ఆన్‌లైన్‌లో ఈమేల్ ఐడిని అప్‌డేట్ చేసుకోవచ్చు. భద్రత కారణాల మూలంగా, సంప్రదింపుల నంబర్‌ని దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీని

సందర్శించి మాత్రమే అప్‌డేట్ చేసుకోవలసి ఉంటుంది. బ్రాంచీని సందర్శిస్తున్నప్పుడు, పాలసీదారు ధృవీకరణ కోసం వారితో కెవైసి ఋజువులను తీసుకురావలసి ఉంటుంది.

### డి. నామిని వివరాల అప్‌డేట్

**బీమా పాలసీలో నామినేషన్ ప్రాముఖ్యత :**

పాలసీదారు నామినేషన్ ప్రక్రియ మూలంగా మృత్యువు క్లెయిం సంభవిస్తే, వారసత్వ సర్టిఫికెట్ లేదా చట్టపరమైన సమస్యలు లేకుండా క్లెయిం నివారణ చేసుకోవచ్చు. పాలసీ తీసుకుంటున్నప్పుడు లేదా పాలసీ ముగయకముందు ఎప్పుడైనా నామినేషన్ చేసుకోవచ్చు. బీమా చట్టం, 1938 సెక్షన్ 39 కింద జీవిత బీమా పాలసీగలవారు వారి సొంత జీవితం కోసం, ఒకవేళ అతని మృత్యువు సంభవిస్తే భద్రత మొత్తాన్ని చెల్లించవలసిన వ్యక్తి లేదా వ్యక్తుల పేర్లను నామినేట్ చేసుకోవచ్చు.

ఒకవేళ నామిని మైనర్ అయితే (18 సంవత్సరాలకంటే తక్కువ వయసు), మైనర్ 18 వయసు చేరకముందే జీవిత బీమా తీసుకున్నవారు మరణిస్తే పాలసీలో భద్రపరిచిన మొత్తాన్ని పొందేందుకు ఇంకో వ్యక్తి (వీరిని నియమించబడినవారు అంటారు) నియమించుకోవచ్చు. అయితే నియమించబడినవారు తప్పకుండా మేజర్ వ్యక్తి అయి ఉండాలి మరియు సాధ్యమైనంత మట్టుకు మైనర్ నామినికి దగ్గరి బంధువు అయి ఒప్పందంలో దిగేందుకు అర్హత కలిగివుండాలి (ప్రస్తుత నియమాల ప్రకారం).

నామినేషన్ మార్పు అనేది పాలసీలో అమోదం కావాలి కాబట్టి, బ్రాంచీని సందర్శిస్తున్నప్పుడు పాలసీ దస్తావేజును తీసుకురావలసిందిగా సలహా ఇవ్వడం జరుగు తుంది.

### ఈ. ఫండ్ మార్పిడి మరియు ఫండ్స్ పునఃనిర్దేశించడం

మార్చుకునే ఎంపిక కింద పాలసీదారు పాలసీలో జమా అయిన కొన్ని లేదా అన్ని యూనిట్స్‌ని ప్రస్తుత ఫండ్ నుంచి, మార్పు చేసుకునే రోజునాటి యూనిట్ ధర ప్రకారం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఫండ్స్‌కి మార్చుకోవచ్చు. మార్చుకునే అభ్యర్థన మొత్తంలో లేదా శాతంలో ఉంటుంది, ఇది ఉత్పత్తి ప్రత్యేకతల ప్రకారం మార్చుకోవలసిన కనీస మరియు గరిష్ట మొత్తానికి లోబడి ఉంటుంది. దీనిని ఓటిపి సర్వీసు ద్వారా ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చు. ప్రత్యామ్నాయంగా మ. 3 గం.లకు ముందు దగ్గరలోని ఎస్‌బిఐ బ్రాంచీలో నమోదుచేసుకోవచ్చు (మార్కెట్ పనిచేస్తున్న రోజులో).

అభ్యర్థన మ. 3 గం.ల తర్వాత దొరుకుతే, దానిని మరుసటి పనిరోజు నాడు ప్రాసెస్ చెయ్యడం జరుగుతుంది. ప్రాసెసింగ్ రోజు నాటి వర్తించే ఎన్ఏవి ప్రకారం యూనిట్స్‌ని కేటాయించడం జరుగుతుంది. అయితే, మామూలుగా నిర్దేశించిన మార్పుల సంఖ్యను ఉచితంగా కొనసాగించడం జరుగుతుంది, నిర్దేశించిన సంఖ్య దాటితే మార్పులకు ఫీజు ఛార్జీ చేయడం జరుగుతుంది.

మార్పుల విధంగా కాకుండా, పాలసీదారు పునఃనిర్దేశిత అభ్యర్థనతో ప్రీమియం గడువు ముగింపు తేదికి భవిష్యత్తు ప్రీమియమ్స్ కేటాయింపు శాతాన్ని మార్చుకోవచ్చు. పునఃనిర్దేశించడం అనేది ప్రస్తుత యూనిట్స్‌ని ప్రభావితం చెయ్యదు మరియు పాలసీ అమలులో ఉంటే మాత్రమే చేసుకోవచ్చు. పునఃనిర్దేశించుకునేందుకు పాలసీదారు దగ్గరలోని ఎస్‌బిఐ బ్రాంచీలో అభ్యర్థన ఫారాన్ని అందించవలసి ఉంటుంది. ప్రీమియం చెల్లింపులను అప్పగించినవారు లేదా అప్పగింతపొందినవారు నుంచి స్వీకరించినప్పటికి, అప్పగించిన పాలసీలకు పునఃనిర్దేశించుకునే అభ్యర్థన అప్పగించినవారు మాత్రమే సంతకం చెయ్యాలి.

## ఎఫ్. పాలసీ పునరుద్ధరణ

పాలసీ ప్రీమియం గడువు తేదికి ముందు లేదా గ్రేస్ వ్యవధిలోపల పాలసీదారు ప్రీమియం చెల్లించినంత కాలం (ఎల్‌పిపిటి మరియు క్రమబద్ధమైన ప్రీమియం ఎంపిక కింద), పాలసీ రద్దు కాదు. గ్రేస్ వ్యవధి పూర్తి అయిన తర్వాత కూడా ప్రీమియమ్స్ చెల్లించని పక్షంలో పాలసీ రద్దు అవుతుంది. దాని తర్వాత బీమా కంపెనీ పాలసీ స్థితిని అమలులో ఉంచేందుకు పాలసీదారుకు నిర్దిష్టమైన వ్యవధిలో ప్రీమియం చెల్లించమని ఎంపికను అందిస్తుంది. ఈ ప్రక్రియను పాలసీ పునరుద్ధరణ అంటారు మరియు ఆ వ్యవధిని పునరుద్ధరణ వ్యవధి అంటారు.

ఎంచుకున్న బీమా ఉత్పత్తి పైన ఆధారపడి పునరుద్ధరణ వ్యవధిలో మార్పు ఉంటుంది మరియు దానిని పాలసీ దస్తావేజులోని కీలకమైన ప్రత్యేకతల దస్తావేజులో స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

పాలసీదారు వెబ్‌సైట్‌లో అందుబాటులోగల ఆన్‌లైన్ ఎంపికతో లేదా ప్రక్రియను పూర్తి చేసేందుకు అతను/ఆమె దగ్గరలోని బ్రాంచీకి వెళ్ళి పాలసీని పునరుద్ధరించుకునేందుకు ఎంచుకోవచ్చు.

మామూలుగా పాలసీ పునరుద్ధరించుకోవాలనుకుంటే, ప్రీమియం చెల్లించని వ్యవధికి పాలసీదారు వడ్డీ చెల్లించవలసి ఉంటుంది. దీనితో పాటు, ప్రీమియం చెల్లించే సమయంలో మెరుగైన ఆరోగ్యం కలిగివున్నట్లు వెల్లడి అందించవలసి ఉంటుంది.

జీవిత బీమా కొసం మెరుగైన ఆరోగ్యం వెల్లడిని ఇవ్వవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో, వయసు మరియు రిస్కు మొత్తం పైన ఆధారపడి వైద్య పరీక్షలు కూడా చేసుకోవలసి ఉంటుంది.

ఒకసారి పాలసీని పునరుద్ధరించుకున్న తర్వాత, పాలసీ పునరుద్ధరణ ధృవీకరణను నమోదిత చిరునామాకు పంపడం జరుగుతుంది.

యూనిట్ లింక్డ్ బీమా పాలసీల విషయంలో, పునరుద్ధరణ వ్యవధికి ముందు పాలసీని పునరుద్ధరించడం జరగకపోతే, పునరుద్ధరణ వ్యవధి లేదా లాక్ ఇన్ వ్యవధికి ముందు, ఏది తర్వాత వస్తే అప్పుడు పాలసీ ముగిసిపోతుంది. పాలసీ పునరుద్ధరణ వ్యవధి ముగిసిపోకముందే పాలసీ వ్యవధి ముగిసిపోతే, పాలసీని పాలసీ వ్యవధి ముగింపుతో రద్దుచేయడం జరుగుతుంది.

యులిప్ పాలసీలు కాని పక్షంలో, పునరుద్ధరణ వ్యవధికి ముందు పాలసీని పునరుద్ధరించకుంటే, ఒకవేళ పాలసీ చెల్లింపు విలువను పొందుతే, పాలసీ వ్యవధి ముగింపు వరకు పాలసీ చెల్లించిన పాలసీగా కొనసాగుతుంది. పాలసీ చెల్లింపు విలువ పొందకుంటే, ఎలాంటి లాభాల లేకుండానే పాలసీ రద్దు అవుతుంది.

## జి. పేరులో మార్పు

పాలసీదారుకు పేరును సవరించుకునే లేదా పేరును మార్చుకునే (పెళ్లి తర్వాత పేరులో మార్పునుబట్టి) ఎంపికచేసుకోవచ్చు. దీని కోసం, పాలసీదారు సంబంధిత సహకార దస్తావేజులు మరియు దాని కోసం నింపిన ఫారాలు తీసుకురావలసి ఉంటుంది.

## హెచ్. సంతకంలో మార్పు

పాలసీదారు సంతకం పలు సర్వీసింగ్ అభ్యర్థనలను ప్రక్రియ కోసం అత్యంత ముఖ్యమైన రికార్డ్స్‌లో ఒక్కటి. పాలసీదారు ద్వారా ఏదైనా అభ్యర్థన వస్తే, సంతకం ధృవీకరణ తప్పనిసరి. సంతకంలో మార్పు కలుగుతే, పాలసీదారు దగ్గరలోని బ్రాంచీకి వెళ్ళి కంపెనీ రికార్డులలో సంతకం అప్‌డేట్ చేసుకోవలసి ఉంటుంది.

## ఐ. కనిపించని/కనిపించే పాలసీ

కనిపించని బీమా పాలసీలు అంటే బీమా పాలసీలను ఎలక్ట్రానిక్ ఆకారంలోకి మార్చి మరియు ఉంచడం. కనిపించకుండా ఉంచేందుకు పాలసీదారు సంబంధిత

వెబ్‌సైట్స్‌ని సందర్శించి దిగువ పేర్కొన్న ఏవైనా నాలుగు బీమా సురక్షిత చోటుల్క ద్వారా ఈ–బీమా ఖాత (ఈ–ఐఏ)ని తెరవవలసి ఉంటుంది.

1. ఎన్‌డిఎస్‌ఎల్ డాటాబేస్ మేనేజ్‌మెంట్ లి.
2. సెంట్రల్ ఇన్సూరెన్స్ రెపొసిటరీ లి.
3. సిఏఎమ్ఎస్ ఇన్సూరెన్స్ రెపొసిటరీ లి.
4. కార్వీ ఇన్సూరెన్స్ రెపొసిటరీ లి.

ఈ–ఐఏ తెరచిన తర్వాత, పాలసీదారు దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీలో కనిపించకుండా ఉండని దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది.

పాలసీ కనిపించకుండా చేసిన తర్వాత, పాలసీ అప్పగింతకు తప్పా, పాలసీదారు ఏవైనా భవిష్యత్తు బీమా అవసరాల కోసం పాలసీ దస్తావేజు హార్డ్ ప్రతిని అందించవలసి ఉండదు.

ఉ.కి: బ్యాంక్ నుంచి లోన్ తీసుకునేందుకు పాలసీని అప్పగించవలసి వస్తే, పాలసీదారు దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీలో కనిపించేలా చేసే అభ్యర్థన ఇవ్వవలసి ఉంటుంది. ఒకసారి దస్తావేజు హార్డ్ ప్రతి దొరకగానే, దానిని అప్పగింత ప్రక్రియకు అందించవలసి ఉంటుంది.

## క్లెయిం సెటిలమెంట్

బీమా తీసుకున్నవారు దురదృష్టవశాత్తున పాలసీ వ్యవధిలో మృత్యువు, తీవ్ర అనారోగ్యం, మరియు వైకల్యంలాంటివి తలెత్తుతే జీవిత బీమా ఉత్పత్తులు ఓ నిర్ధిష్టమైన మొత్తాన్ని అందిస్తాయి. అలాంటి సందర్భాలలో, లాభాలకుఅర్హులు/నామిని/చట్టబద్ధమైన వారసులు/బీమా తీసుకున్నవారు పాలసీలోని నియమాలు మరియు నిబంధనల ప్రకారం బీమా తీసినవారితో క్లెయిం చేసుకోవలసి ఉంటుంది.

### 1. మృత్యువ క్లెయిం

పాలసీ వ్యవధి కొనసాగుతున్నప్పుడు జీవిత బీమా తీసుకున్నవారు మరణించి మరియు పాలసీ అమలులో ఉంటే, లాభానికి అర్హులు/నామిని దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీలలో మృత్యువు ఋజువు మరియు నామిని/లాభాలకు అర్హుల గుర్తింపు ఋజువు; అందుబాటులో ఉంటే ఒరిజినల్ పాలసీ దస్తావేజులతో పాటు రాత పూరిత సూచన అందించవలసి ఉంటుంది. సూచన తర్వాత పెంపొందిన క్లెయిం ఐడిని క్లెయిం అభ్యర్థన సెటిల్‌మెంట్ వరకు ట్రాకింగ్ కోసం వాడుకోవచ్చు.

### 2. రైడర్ క్లెయిం

ఒకవేళ పాలసీదారులు పాలసీ తీసుకునే సమయంలో అదనపు రైడర్స్ ఎంచుకుంటే లేదా బీమా ఉత్పత్తిలో భాగంగా అంతర్నిర్మిత రైడర్ ఉంటే, నియమాలు మరియు నిబంధనల ప్రకారం, దగ్గరలోని ఎస్‌బిఐ లైఫ్ బ్రాంచీని సందర్శించి రైడర్ క్లెయిం చేసుకోవచ్చు.

### 3. మేచ్యురిటి లాభాలు

పాలసీ వ్యవధి పూర్తయిన తర్వాత పాలసీదారులకు చెల్లించవలసిన లాభాలను మేచ్యురిటి లాభాలు ఉంటారు. గడువు ముగింపుకి ముందు, పాలసీదారు చెల్లింపుల కోసం కావలసిన దస్తావేజులను అందించవలసి ఉంటుంది, దీని కోసం కంపెనీ సూచన అందిస్తుంది. మొత్తాన్ని ఏకమొత్తంలో లేదా పాలసీ దస్తావేజులో పేర్కొన్న సెటిల్‌మెంట్ ఎంపిక ప్రకారం ఇవ్వడం జరుగుతుంది.

### 4. జీవించివున్నవారి లాభాలు

సంబంధిత నియమాలు మరియు నిబంధనల ప్రకారం పాలసీ వ్యవధి కొనసాగుతున్నప్పుడు కొన్ని బీమా ఉత్పత్తులు క్రమబద్ధమైన చెల్లింపులు చేస్తాయి. అలాంటి లాభాలను జీవించివున్నవారి లాభాలు అంటారు. ఒకవేళ పాలసీ ప్రారంభం 1.8.2006కి ముందు ఉండి మరియు సంవత్సరం సంవత్సరం ప్రీమియం రూ.10,000లు లేదా ఆపైన అయితే పాలసీదారు వారి కెవైసి దస్తావేజులను అందించవలసి ఉంటుంది.

### 5. ఎన్యుటి చెల్లింపులు

ఎన్యుటి అనేది ఉత్పత్తిని తీసుకుంటున్నప్పుడు ఎన్యుటెంట్ ఎంచుకున్న ప్లాన్ ప్రకారం, మృత్యువు తేది వరకు లేదా నిర్థిష్టమైన వ్యవధ వరకు, ఎన్యుటెంట్ జీవించివున్నప్పుడు (ఎన్యుటి ప్లాన్ తీసుకుంటున్న వ్యక్తులకు) క్రమబద్ధమైన చెల్లింపులు చేయబడతాయని బీమాతీసిన వారు చేసిన ఒప్పందం. ఎన్యుటిని వేర్వేరు విధాలుగా చెల్లించడం జరుగుతుంది, జీవితాంతం ఎన్యుటి, సంయుక్త జీవిత ఎన్యుటి, మూలధనం తిరిగిచెల్లింపుతో ఎన్యుటి మొదలగునవి.

ప్రాథమికంగా రెండు రకాల ఎన్యుటిస్ ఉంటాయి:

#### ఏ. వాయిదా వేసిన ఎన్యుటిస్:

వాయిదా వేసిన ఎన్యుటిలో జమా దశ లేదా వాయిదా వ్యవధి ఉంటుంది, గడువు ముగింపు వయసు వరకు ఉంటుంది. ఈ వ్యవధిలో; ఎన్యుటెంట్ క్రమబద్ధమైన ప్రీమియమ్స్ చెల్లిస్తారు, ఇవి జమా అయితు వడ్డీని ఆర్జిస్తాయి. గడువు ముగింపు వయసులో జమా అయిన మొత్తం నచ్చిన ఎన్యుటి ప్లాన్‌ని కొనుగోలు చేసుకునేందుకు వాడవచ్చు. ఎంచుకున్న ఎన్యుటి విధానంలో పింఛను/ఎన్యుటి (ఆదాయం దశ) గడువు ముగింపు వయసు నుంచి మొదలవుతుంది.

#### బి. తక్షణ ఎన్యుటిస్:

ఎంచుకున్న ఎన్యుటి విధానం పైన ఆధారపడి ప్రీమియం చెల్లించిన వెంటనే ప్రారంభమయ్యే ఎన్యుటికి ప్రతిపాదించువారు ఏకైక ప్రీమియంలో ఏకమొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

ఎంచుకున్న ఎన్యుటి ఎంపిక పైన ఆధారపడి ఎన్యుటి చెల్లింపులు కొనసాగేందుకు ఎన్యుటెంట్ బీమా తీసినవారికి ఉన్నాననే ధృవపత్రాన్ని అందించవలసి ఉంటుంది.

## పదకోశం

**మెరుగైన ఆరోగ్యం వెల్లడి:** ఇది పాలసీదారు అతని/ఆమె మెరుగైన ఆరోగ్యం గురించి తెలియజేసే వెల్లడి. పాలసీ రద్దు వ్యవధిలో పాలసీదారు ఆరోగ్యంగా ఉన్నారని మరియు ఎలాంటి చికిత్సలు చేయించుకోలేరని లేదా అపాయకరమైన వృత్తి కొనసాగించలేరని నిర్ధారించుకునేందుకు కూడా తోడ్పడుతుంది. చేసిన వెల్లడిల ఆధారంగా, పాలసీ పునరుద్ధరణ నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది

**ఉచిత పరిశీలన రద్దు:** పాలసీదారు కొనుగోలుచేసిన బీమా ఉత్పత్తితో సంతృప్తిగా లేకుంటే అతనికి/ఆమెకు పాలసీని (నియమాలు మరియు నిబంధనల ప్రకారం) రద్దు చేసుకునే ఎంపిక అందిస్తుంది.

**ఫండ్ విలువ:** ఫండ్ విలువను పాలసీ విలువ అని కూడా అంటారు. ఇది యూనిట్ లింక్డ్ లేదా మారే పాలసీలో మీరు జమా చేసిన ప్రస్తుత విలువ.

ఫండ్ విలువ = (యూనిట్స్ సంఖ్య x నికర ఆస్తి విలువ)

**గ్రేస్ వ్యవధి:** ప్రీమియం చెల్లించవలసిన గడువు ముగింపు తేది తర్వాతి వ్యవధి. ఈ వ్యధిలో పాలసీదారు ప్రీమియం చెల్లింపులు చేసుకొని పాలసీ లాభాలను కొనసాగించుకోవచ్చు, దీనినే గ్రేస్ వ్యవధి అంటారు. ఎంపికచేసుకున్న ప్రీమియం చెల్లింపు విధానం పైన ఆధారపడి గ్రేస్ వ్యవధిలో మార్పు ఉంటుంది. నెలనెల పాలసీలకు ప్రీమియం చెల్లించవలసిన గడుగు ముగింపు నుంచి గ్రేస్ వ్యవధి 15 రోజులు మరియు ఇతర అన్ని విధానాలకు ప్రీమియం చెల్లించవలసిన గడువు ముగింపు నుంచి 30 రోజులు.

**హామీపూరిత అప్పగింత విలువ (జిఎస్వి):** అన్ని సాంప్రదాయమైన పాలసీలకు పాలసీ నియమాలు మరియు నిబంధనలలో నిర్దేశించడం జరిగింది మరియు ఉత్పత్తి కింద కనీస అప్పగింత విలువను సూచిస్తుంది.

**అమలులో ఉన్న స్థితి:** అన్ని చెల్లించవలసిన ప్రీమియం క్రమబద్ధంగా చెల్లించిన లేదా నేటి తేది వరకు పూర్తిగా చెల్లించిన స్థితి.

**జీవిత బీమా తీసుకున్నవారు (బీమా తీసుకున్నవారు):** జీవిత బీమా తీసుకున్నవారు అంటే జీవిత బీమా కంపెనీ ద్వారా బీమా తీసిన వ్యక్తి. పాలసీ వ్యవధి కొనసాగుతున్నప్పుడు బీమా తీసుకున్నవారు మరణిస్తే, నామినికి మృత్యువు లాభాన్ని చెల్లించడం జరుగుతుంది. అయితే దీని కోసం పాలసీ నియమాలు మరియు నిబంధనలు పూర్తిచేయబడి ఉండాలి.

**లాక్-ఇన్ వ్యవధి:** లాక్ ఇన్ వ్యవధి అంటే పాలసీ ప్రారంభించిన తేది నుంచి వరసగా పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం. ఈ వ్యవధిలో విరమించుకున్న పాలసీల వెల్లడులను పాలసీదారుకు లేదా బీమా తీసుకున్నవారికి, ఎవరైతే వారికి, బీమా తీసినవారి ద్వారా చెల్లించడం జరగదు. అయితే ఇది పాలసీలో భద్రత కలిగించే మృత్యువు లేదా ఇతర అత్యవసర పరిస్థితులకు మినహాయింపుతో ఉంటుంది.

**ఎన్ఏవి:** యూనిట్ లింక్డ్ పాలసీల విషయంలో, పాలసీదారు ఎంచుకున్న ఫండ్ పైన ఆధారపడి ప్రీమియం పెట్టుబడిపెట్టడం జరుగుతుంది. ఫండ్‌కి ప్రత్యేకమైన విలువ ఉంటుంది, దీనిని నికర ఆస్తి విలువ (ఎన్ఏవి) అంటారు. మరో భాషలో: ఎన్ఏవి అనేది ప్రత్యేకమైన రోజునాడు ఫండ్ ప్రతి యూనిట్ విలువ.

**చెల్లించిన విలువ:** ప్రణాళిక/దస్తావేజులో పేర్కొన్న ప్రకారం పాలసీదారులకు ప్రీమియం చెల్లించడం కుదురకపోతే, పాలసీ రద్దు కాదు. బీమా రాశి చెల్లించిన ప్రీమియమ్స్ సంఖ్య నిష్పత్తిలో తగ్గుతుంది. దీనిని చెల్లించిన విలువ అంటారు.  పాలసీ దస్తావేజులో పేర్కొన్న నియమాలు మరియు నిబంధనల ప్రకారం చెల్లింపు విలువ వర్తిస్తుంది.

**రైడర్:** పాలసీదారులకు అందుబాటులోగల ఆడ్–ఆన్ ఎంపికలు – దీని ద్వారా అందే అదనపు లాభాలను రైడర్స్ అంటారు. ఈ లాభం పాలసీ ప్రాథమిక మృత్యువు లాభానికి అదనంగా.

**ప్రత్యేక అప్పగింత విలువ:** సాంప్రదాయమైన పాలసీలకు, కంపెనీ అధిక ఉదారతతో కూడిన అప్పగింత విలువను అందిస్తుంది. దీనిని ప్రత్యేక అప్పగింత విలువ (ఎస్ఎస్వి) అంటారు.

**యులిప్:** స్టాక్–మార్కెట్‌తో అనుసంధానం చెయ్యబడిన బీమా పాలసీలను యూనిట్ లింక్డ్ జీవిత బీమా ప్లాన్స్ (యులిప్స్) అంటారు. యులిప్స్ పాలసీదారులకు ప్రీమియమ్స్ ఎలా పెట్టుబడిపెట్టాలనే ఎంపిక మరియు సౌలభ్యంతో పెట్టుబడి మరియు భద్రత కలయికలను అందిస్తాయి.

**యూనిట్స్:** ఇది యూనిట్ లింక్డ్ పాలసీలో అంశమైన ఫండ్

(**నిరాకరణ:** *సాధారణ సమాచారంతో మాత్రమే జీవిత బీమా గురించి మార్గదర్శనలను అందించేందుకు ఈ కరపత్రాన్ని రూపొందించడం జరిగింది మరియు ఇది పరిపూర్ణం కాదు. అందించిన సమాచారం జీవిత బీమా పాలసీ నియమాలు మరియు నిబంధనలను మార్చదు లేదా అధిగమించదు. ఇది బోధన చొరవ మరియు మీకు ఏ విధంగాను చట్టబద్ధమైన సలహా ఇవ్వదు*)

**వ్యక్తిగత వివరాలు**

పాలసీ నంబర్ :...........................................................................................................

బీమా రాశి :...........................................................................................................

ప్రీమియం మొత్తం:...........................................................................................................

ప్రీమియం చెలించవలసిన తేది :...........................................................................................................

చురుకైన ప్రత్యామ్నాయ చెల్లింపు విధానం:...........................................................................................................

...........................................................................................................

మేచ్యురిటి తేది :...........................................................................................................

పాలసీ నంబర్ :...........................................................................................................

బీమా రాశి :...........................................................................................................

ప్రీమియం మొత్తం:...........................................................................................................

ప్రీమియం చెలించవలసిన తేది :...........................................................................................................

చురుకైన ప్రత్యామ్నాయ చెల్లింపు విధానం:...........................................................................................................

మేచ్యురిటి తేది :...........................................................................................................

బీమా మధ్యవర్థి వివరాలు

పేరు :...........................................................................................

సంప్రదింపుల వివరాలు :...........................................................................

పేరు :...........................................................................................

సంప్రదింపుల వివరాలు :...........................................................................

పేరు :...........................................................................................

సంప్రదింపుల వివరాలు :...........................................................................

# నా గమనికలు

SBI Life INSURANCE
With Us, You're Sure

www.sbilife.co.in |

పైన పేర్కొన్న వ్యాపార చిహ్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది మరియు లైసెన్స్ కింద ఎస్‌బిఐ లైఫ్ ద్వారా వాడడం జరుగుతుంది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్. రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ : నటరాజ్, ఎమ్. వి. రోడ్ అండ్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే జంక్షన్, అంధేరి (తూర్పు), ముంబయి–400 069. **IRDAI రిజిస్టర్డ్ నం. 111.**
CIN : L99999MH2000PLC129113 • వెబ్‌సైట్: www.sbilife.co.in • ఈమెయిల్: info@sbilife.co.in • టోల్ ఫ్రీ: 1800-267-9090 (ఉ. 9:00 నుంచి రా. 9:00 వరకు)
• 'CELEBRATE' అని 56161 కి SMS చేయండి.
GBKPH.ver.02-09-19 BKL TEL